జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 28 | మార్చి | 2025 ◆ పేజీలు : 6



## రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 27, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ (ఈ బి సి, ఈ డబ్ల్యు ఎస్) నిరుద్యోగులైన యువతీ, యువకులు రాజీవ్ యువ వికాసం అనే పథకానికి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి బీసీ, ఎంబీసీ(సంచార జాతుల వారు) బీసీ, ఫెడరేషన్ (రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, కృష్ణ బలిజ/పూసల సగర/ఉప్పర, వాల్మీకి/బోయ, కుమ్మరి/శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ , లింగాయత్) కులాలకు చెందిన వారు అర్హులని, రాజీవ్ యువ వికాసం ద్వారా

మిగతా 2 లో...






### కొనసాగుతున్న...

# రెస్క్యూ ఆపరేషన్

- ఉపేందర్ కోసం రెస్క్యూ బృందాల అన్వేషణ
- జాగిలాలతో గుర్తించి తవ్వకాలు
- 30 గంటలుగా సాగుతున్న శిథిలాల తొలగింపు
- పర్యవేక్షిస్తున్న ఆర్డీవో, ఎఎస్ పీలు
- బ్రిడ్జి వద్ద ఉపేందర్ కుటుంబ సభ్యుల రాస్తారోకో
- కామేశ్వరరావు మృతదేహాన్ని తీసుకోమంటూ కుటుంబ సభ్యుల ఆందోళన
- శిథిలాల్లో దొరికిన ప్రత్యేక లాకర్ స్టేషన్ కు తరలింపు

**భద్రాచలం, మార్చి 27(ప్రజాజ్యోతి ):** భద్రాచలంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో కుప్పకూలిన ఆరు అంతస్తుల భవనం శిథిలాల తొలగింపు 30 గంటలుగా నిరాటంకంగా కొనసాగుతోంది. ఇప్పటికే కామేశ్వరరావు అనే తాపిమేస్త్రీని గురువారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో రెస్క్యూ సిబ్బంది బయటకు తీయగా వైద్య చికిత్స పొందుతూ మృతి చెందాడు. అలాగే మరో తాపీ మేస్త్రి ఉపేందర్ కోసం జాగిలాల సహాయంతో స్థలాన్ని గుర్తించి ఆ ప్రాంతంలో

మిగతా 2 లో...





## సీతారామ ప్రాజెక్టు ఇల్లందుకు రాకుండా అన్యాయం చేశారు

- **రోళ్లపాడులో రిజ్వర్వాయర్ నిర్వహించి సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందించాలి**
- **ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ఇల్లెందు, మార్చి 27, ప్రజాజ్యోతి:** సీతారామ ప్రాజెక్టు ఇల్లందు నియోజకవర్గానికి రాకుండా అన్యాయం చేశారని ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం అసెంబ్లీలో ప్రస్తావించారు. అసలు రోళ్లపాడు ప్రాజెక్ట్ కట్టేది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అయినప్పటికీ సీతారామ ప్రాజెక్టు నీళ్లు రాక తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. 2016లో గత సీఎం కేసీఆర్ ఇల్లందు నియోజకవర్గ పరిధిలో రోళ్లపాడు ప్రాజెక్టు రిజర్వాయర్ కు సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందించి ఇల్లెందు నియోజకవర్గంలో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాలకు సాగునీరు

మిగతా 2 లో...

## ధాన్యం కొనుగోల్లు పకడ్బందీగా నిర్వహించాలి



- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 27, ప్రజాజ్యోతి:** యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇన్ఛార్జులు, వ్యవసాయ, సహకార, డీఆర్డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,84,502 మెట్రిక్ టన్నుల కాగా అందులో

మిగతా 2 లో...

- అపరిశుభ్రత నీటితో తయారైన ఐస్ తోనే జ్యూస్ తయారీ?
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రెడీమేడ్ జ్యూస్ పాయింట్లు
- నాణ్యతా ప్రమాణాలు హుష్ కాకి
- కొరవడిన ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ..?




### పొంచి ఉన్న...

# చల్లని ప్రమాదం

6 లో..

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

వేసవికాలం వచ్చిందంటే చాలు చల్లని జ్యూస్ పాయింట్ల వద్ద ప్రజలు బారులు తిరుతారు. భానుడి ప్రతాపం నుంచి ఉపశమనం పొందేందుకు చల్లగా ఉండే ఇష్టమైన జ్యూస్ ను తాగుతూ తాత్కాలికంగా సేద తిరుతుంటారు. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటూ ఫ్రూట్ జ్యూస్ తయారీని ఇష్టానుసారంగా చేస్తూ నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు.

# రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి...)

యువతీ, యువకులు ఆర్థిక అభివృద్ధి స్వయం ఉపాధిని పెంపొందించుకునే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు ఈ కులాల వారు tgobmmsnow.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ పథకానికి దరఖాస్తులు చేసుకునే అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరంల నుండి 55 సంవత్సరంల వరకు (వ్యవసాయ సంబంధ వృత్తులకు 60 సంవత్సరములు) జులై 1 నుండి, 2025 నాటి వరకు) నిండి ఉండాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము (గ్రామీణ ప్రాంతం వారికి రూ.1,50,000/లు, ,పట్టణ ప్రాంతం వారికి రూ.2,00,000/-లు ఉండాలని, ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రము జత పరచాలని, వ్యవసాయ ఆధారిత వృత్తులకు పట్టేదారు పాసుపుస్తకం జత చేయాలని, ట్రాన్స్పోర్ట్ సెక్టార్ (ఆటో, అప్పి ఆటో) వారు పర్మినెంట్ లైసెన్స్ జతపరచాలని, అలాగే దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, కులం , ఆదాయ దృవీకరణ పత్రాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పాన్ కార్డు జత చేసి వచ్చేనెల 5వ తారీఖు వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులుకొని, గ్రామీణ ప్రాంతం వారైతే మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోనూ, పట్టణ ప్రాంతానికి చెందిన వారైతే మున్సిపాలిటీ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. ఈ పథకాల కింద సబ్సిడీ యూనిట్ విలువ 50 వేల యూనిట్కు 100% సబ్సిడీ ఉంటుందని, 50,001 నుండి లక్ష రూపాయల యూనిట్కు 90 శాతం సబ్సిడీ, 10% బ్యాంకు రుణము, 1,00,001 నుండి 2 లక్షల యూనిట్కు 80% సబ్సిడీ 20% బ్యాంకు రుణం,2,00,001 నుండి నాలుగు లక్షల యూనిట్కు 70% సబ్సిడీ 30% బ్యాంకు రుణం లభిస్తుందని, మైనర్ ఇరిగేషన్ యూనిట్కు 100% సబ్సిడీ ఉంటుందని ఆయన అన్నారు. కావున ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతి, యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఇల్లందుకు రాకుండా అన్యాయం చేశారు

(మొదటి పేజీ తరువాయి...)

అందించి ఈ ప్రాంతాలను సస్యశ్యామలం చేద్దామని ప్రారంభించిన సీతారామ ప్రాజెక్ట్ కాలువ చీమలపాడు మీదుగా రోళ్లపాడుకు రావాల్సి ఉండే దానిని జూలూరుపాడు వద్ద ప్రాజెక్టు నీళ్లు రోళ్లపాడుకు రాకుండా రూటు మార్చి మైదాన ప్రాంతానికి తీసుకెళ్లారని తెలిపారు. దానివల్ల గిరిజన ప్రాంతాలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రజా పాలన ప్రభుత్వం రోళ్లపాడులో రిజర్వాయర్ నిర్వహించి సీతారామ ప్రాజెక్టు నీళ్లు రోళ్లపాడుకు అందించాలని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉమామహేశ్వరరావు



**ఇల్లందు, మార్చి 27, ప్రజాజ్యోతి :** ఇల్లందు బార్ అసోసియేషన్ కాంపెల్లి ఉమామహేశ్వరరావు గెలుపొందారు. రాష్ట్ర బార్ అసోసియేషన్ ఆదేశాల మేరకు గురువారం జరిగిన ఇల్లందు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరగగా కాంపెల్లి ఉమామహేశ్వరరావుకు 21 ఓట్లు, మాజీ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్ 18 ఓట్లు, కలవల సుధాకర్ 7 ఓట్లు రాగా ఉమామామహేశ్వరరావు 3 ఓట్లతో విజయం సాధించగా, ప్రధాన కార్యదర్శిగా ఇద్దరు పోటీ పడగా కీర్తి కార్తీక్ కు 28 ఓట్లు రాగా, సువర్ణపాక సత్యనారాయణకు 18 ఓట్లు రాగా కార్తీక్ 10 ఓట్లతో, కోశాధికారిగా మూడు వినోద్ కు 28 ఓట్లు రాగా, సపవత్ బన్సీ లాల్ కు 18 ఓట్లు రాగా వినోద్ 10 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ఎన్. చెన్నకేశవ రావు, దంతాల ఆనంద్ లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కాంపెల్లి ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ తమ నూతన కార్యవర్గాన్ని గెలిపించేందుకు సహకరిం చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యులను కలుపు కొని వెళ్లి బెంచ్, బార్ కు అనుసంధానకర్తగా పని చేస్తూ, న్యాయ వాదుల సమ స్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు. కాగా ఉపాధ్యక్షుడిగా ఎన్ కె. యండి. ఖాసీమ్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ నవీన్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఇల్లందు ప్రిన్సిపల్ జూని యర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవగా, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

(మొదటి పేజీ తరువాయి...)





ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. సాయంత్రం వరకు ఉపేందర్ కు సంబంధించి ఎటువంటి ఆనవాళ్లు లభించలేదు. కాగా శిధిలాలను తొలగిస్తుండగా బీరువా లాంటి లాకర్ లభ్యమైంది. ఆ లాకర్లో విలువైన బంగారం, డబ్బు, వివిధ పత్రాలు ఉండటంతో దానిని పోలీసు స్టేషన్కు తరలించారు. సహాయక చర్యలను ఐటీడీఏ పీవో బి.రాహుల్ పర్యవేక్షిస్తున్నారు.

### సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో, ఎఎస్పీ, డీఎఫ్ఓ లు

శిధిలాల తొలగింపు, సహాయక చర్యలను భద్రాచలం ఆర్డీవో దామోదర్రావు, ఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ , డీఎఫ్ఓ క్రాంతికుమార్ లు పర్యవేక్షిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. దీంతో సింగరేణి, ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ, భద్రాచలం గ్రామ పంచాయతీ, ఐటీసీ కు చెందిన అధికారులు, సిబ్బంది పని చేస్తూ ఉపేందర్ ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. శిధిలాలను పలు చోట్ల తొలగిస్తూ పరిశీలిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఉపేందర్ శిధిలాల కిందనే పడి ఇప్పటికే మృతి చెంది ఉంటాడని అధికారులు భావిస్తున్నారు.

### ఉపేందర్, కామేశ్వరరావు కుటుంబ సభ్యుల ఆందోళన

సంఘటన స్థలం వద్ద గురువారం ఉదయం నుంచి కామేశ్వరరావు, ఉపేందర్ కుటుంబ సభ్యులు ఆందోళ నిర్వహించడంతో పాటు వారి రోదనలు, పలువురి పరామర్శలతో నిండి పోయింది. తెల్లవారుజామున కామేశ్వరరావును కొన ఊపిరితో రెస్క్యూ సిబ్బంది శిధిలాలనుంచి బయటకు తీశారు.

### సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో, ఎఎస్పీ, డీఎఫ్వోలు

3ధిలాల తొలగింపు, సహాయక చర్యలను భద్రాచలం ఆర్డీవో దామోదర్రావు, ఎఎస్పీ విక్రాంత్కు మార్సింగ్, డీఎఫ్వో క్రాంతికుమార్లు పర్యవేక్షిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. దీంతో సింగరేణి, న్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ, భద్రాచలం గ్రామ పంచాయతీ, ఐటీసీకు చెందిన అధికారులు, సిబ్బంది పని చేస్తూ ఉపేందర్ ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. శిధిలాలను పలు చోట్ల తొలగిస్తూ పరిశీలిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఉపేందర్ శిధిలాల కిందనే పడి ఇప్పటికే మృతి చెంది ఉంటాడని అధికారులు భావిస్తున్నారు.

### ఉపేందర్, కామేశ్వరరావు కుటుంబ సభ్యుల ఆందోళన

సంఘటన స్థలం వద్ద గురువారం ఉదయం నుంచి కామేశ్వరరావు, ఉపేం దర్ కుటుంబ సభ్యులు ఆందోళ నిర్వహించడంతో పాటు వారి రోదనలు, పలువురి పరామర్శలతో నిండిపోయింది. తెల్లవారుజామున కామేశ్వరరావును కొన ఊపిరితో రెస్క్యూ సిబ్బంది శిధిలాల నుంచి బయటకు తీశారు. దీంతో కామేష్ బ్రతికి ఉండటంతో ఎంతో సంతోషపడ్డ వారి ఆశలు గంటలోనే ఆవిరయ్యాయి. వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. దీంతో తీవ్ర దుఃఖసారగంలో ఉన్న కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కామేశ్వరరావు తండ్రి వెంకటేశ్వరరావు ఏడాది క్రితమే మృతి చెందగా ఇంతలోనే కొడుకు సైతం మృతి చెందడంతో ఆ తల్లి రోదనను కుటుంబ సభ్యులు ఆపలేకపోయారు. అలాగే ఉపేందర్రావును బయటకు తీయాలని వారి కుటుంబ సభ్యులు, దళిత సంఘాల నాయకులు బ్రిడ్జి సెంటర్లో ఆందోళన నిర్వహించారు. సంఘటన స్థలం వద్ద ఉన్న ఉపేందర్ కుటుంబ సభ్యులను పలు దళిత సంఘాల నాయకులు పరామర్శించి వారికి సంఘీభావం తెలుపుతున్నారు. తక్షణ మే ఈ సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### రాజకీయ పార్టీల పరామర్శ

ఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ , మానె రామకృష్ణ, ఆకోజు సునీల్ ,సిపిఐ ,పలు దళిత సంఘ నాయకులు సంఘటన స్థలంలో ఉపేందర్రావు, కామేశ్వరా రవు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, రూ.50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశా రు. భవన నిర్వాహకుడు శ్రీపతి శ్రీనివాస్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయా లని డిమాండ్ చేశారు. అలాగే సిపిఎం నాయకులు పరామర్శించి ఉపేందర్రావు కుటుంబంను ఆదుకోవాలని రూ.కోటి నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆదేవిధంగా కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

సన్నరకం 99,729 మెట్రిక్ టన్నులు , దొడ్డు రకం ధాన్యం వస్తుందనే అంచనాతో 144 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు . ఏ గ్రేడ్ ధాన్యం 2320, బి గ్రేడ్ రకం 2300 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షెడ్ నెట్ లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. తాగునీరు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాటుపై చెక్ లిస్టు జారీ చేస్తామని, ఆ ప్రకారం ఏర్పాట్లు చేసి ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు. కొత్తగూడెం జిల్లాకు సమీప రాష్ట్రాల నుండి దాన్యం వచ్చే అవకాశం ఉన్నందున నియంత్రణకు సరిహద్దులో 8 చెక్ పోస్టులను ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని ఏ రోజు కారోజు ఆన్లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని దిగుమతిలో జాప్యం జరుగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు ప్రక్రియపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. ధాన్యం విక్రయాలు నిర్వహణపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందని, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించు విధంగా రైతులను సన్నద్ధం చేయాలని చెప్పారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సెంటర్ ఇన్చార్జిపైనా, మిల్లర్లుపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు విక్రయాలు నిర్వహణకు వచ్చేటప్పుడు ఆధార్, బ్యాంకు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు వెంట తెచ్చుకోవాలని చెప్పారు.రైతు ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు వచ్చే ఓటీపీ ఆధారంగా రైతు యొక్క రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని,గన్నీసంచులు కూడా సిద్ధంగా ఉంచాలని, ఆన్లైన్ చేసిన రైతులకు మాత్రమే గన్ని సంచులు ఇవ్వాలని చెప్పారు. గన్నీ సంచులు తీసుకున్న రైతుల వివరాలను రిజిష్టరులో నమోదులు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో టార్ఫాలియన్లు, మాయిశ్చర్స్ సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లలో రైతులకు తెలియజేసే విధంగా ఎం ఎస్ పి వివరాలు, నాణ్యత ప్రమాణాలు అధికారులను సంప్రదించవలసిన వివరాలు తెలియపరచాలి. సన్న వడ్ల కౌంటర్, దొడ్డు వడ్ల కౌంటర్ బ్యానర్లను ప్రదర్శించాలి. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు మంత్ర ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే కొనుగోలు పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ పూర్తి చేసేటప్పుడు రైతు కచ్చితంగా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.సీఎంఆర్ 2024-25 ఖరీఫ్ సంబంధించి డెలివరీలను సకాలంలో చేయు విధంగా రైస్ మిల్స్ ను తనిఖీ చేసి నివేదికలు అందించవలసిందిగా పౌరసరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ధాన్యం మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, డిఆర్డిఓ విద్యచందన , పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డిసిఓ కుర్షిథ్ , వ్యవసాయ అధికారి బాబురావు , జిసిసి మేనేజర్ విజయకుమార్ , తూనికలు కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, రెస్ మిలర్ అసోసియేషన్ నుండి ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరగాలి

- అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయ పరమైన స్కిల్ మాట్రిక్స్ అమలు పరచాలి
- కంపెనీ అభివృద్ధిలో కాంట్రాక్టు కార్మికులదే కీలక పాత్ర



**బూర్గంపహాడ్, మార్చ్ 27, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలో సారపాకలో గల ఐటీసీ పరిశ్రమలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు సింగమనేని ప్రసాద్,గౌరవ సలహాదారు తన్నీరు వెంకటేశ్వర్లు, కాంట్రాక్టు కార్మికుల ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్, ల ఆధ్వర్యంలో ఐటిసి హెచ్ ఆర్ మేనేజర్ చాంద్ పాషా కి మెమోరాండం అందజేయడం జరిగింది. ఇటీవల కాలంలో స్కిల్ మ్యాట్రిక్స్ అమలుపరిచిన విషయం విధితమే. స్కిల్ మాట్రిక్ అమల్లో అనేక అవకతవకలు జరిగాయని,అర్హులైన వారికి స్కిల్ మాట్రిక్స్ అందని ద్రాక్షల మారిందని సింగమనేని ప్రసాద్ అన్నారు. ఇటీవల కాలంలో అమలైన స్కిల్ మాట్రిక్స్ లో అర్హులైన కార్మికుల పేర్లు లేకపోవడంతో వారి శ్రమకి తగిన ఫలితం అందట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొడక్షన్ వృద్ధి చేయడంలో కాంట్రాక్టు కార్మికులు అధిక శాతంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన యాజమాన్యానికి మరోసారి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి స్కిల్ మాట్రిక్ అమలు చేస్తే కార్మికులు రెట్టింపు ఉత్సాహంగా పనిచేస్తూ కంపెనీ ప్రొడక్షన్ పెంచుతారని అన్నారు. కర్మాగారానికి మరింత ఆదాయాన్ని చేకూర్చే విధంగా అడుగులు వేస్తారని ఆయన తెలియజేశారు. కార్మికుల శ్రేయస్సు కోసం ఏఐటియూసి ముందుంటుందని, వారి శ్రేయస్సు కొరకు వెనుకాడబోమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారు తన్నేరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కోటమర్తి శ్రీనివాస్, స్వామి గౌడ్, ఎండి సాజిద్ కాంట్రాక్టు కార్మికుల ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్, జాయింట్ సెక్రటరీలు అనిల్ శర్మ, ఉపేందర్, గౌతమ్, నాగరాజు, తోకల నరేష్ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు స్వచ్ఛందంగా వచ్చిన కాంట్రాక్టు కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన వారి ప్రాణాలు తెచ్చి ఇవ్వగలరా

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్



**భద్రాచలం టౌన్, మార్చి 27, ప్రజాజ్యోతి:** భద్రాచలం పట్టణంలో బుధవారం నిర్మాణం లో ఉన్న బహుళ అంతస్తు కూలిపోవడంతో మరణించిన కూలీలకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఏకంగా ఆరు అంతస్తులు కట్టుకునేందుకు వెనుకనుండి సహకరించిన పెద్దలు కూలిపోయిన భవనం క్రింద మృతి చెందిన వారి ప్రాణాలు తెచ్చివగలరా అంటూ సూటిగా ప్రశ్నించారు. పట్టణ నడిబొడ్డున బహుళ అంతస్తులు చట్ట విరుద్ధంగా నిర్మాణం జరుగుతుంటే అంతా చోద్యం చేస్తున్నారని, గ్రామపంచాయితీ అధికారులు పనులు ఆపాలంటూ పలు మార్లు హెచ్చరించినప్పటికీ, రెండు మూడు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ దొడ్డిదారిన నిర్మాణ పనులుకానిస్తూ ప్రభుత్వంలోని కొందరి పలుకుబడి ఉపయోగించి ఇఓ అడ్డుతగలకుండా ఒత్తిడి తెచ్చారని, కొన్ని సందర్భాల్లో బెదిరింపులకు సైతం పాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు రాజకీయనాయకులు, ప్రభుత్వంలోని పెద్దలు కారణంగానే ఇంత ఘాతుకంగా చోటుచేసుకుందని, ఆ శిథిలాల క్రింద కష్టజీవులు నలిగిముద్దాయ్యారన్నారు. పనులు జరుపుకునేందుకు సహకరించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారించి బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, భవన నిర్మాణ దారుని నుండి కూడా మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇప్పించి తగిన తగిన న్యాయం చేయాలని రవి కుమార్ డిమాండ్ చేశారు.

## మెనూ తప్పనిసరిగా పాటించాలి



**ఇల్లందు, మార్చి 27, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు తప్పనిసరిగా మెనూ అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ప్రక్కన గల ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ హాస్టల్ ను కమిషనర్ తనిఖీ చేశారు. హాస్టల్ వాటర్ సప్లై, టాయిలెట్స్, రూమ్ లను పరిశీంచారు. కమిషనర్ మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. హాస్టల్ వార్డెన్ సునీత, మున్సిపల్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బహుళ అంతస్తుల భవనం కూలటం పై సమగ్ర విచారణ జరిపించాలి

- మృతుల కుటుంబాలకు కుటుంబానికి కోటి రూపాయలు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి
- బిల్డింగ్ యజమాని పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్



**భద్రాచలం టౌన్, మార్చి 27, ప్రజాజ్యోతి :** భద్రాచ లంలో బహుళ అంత స్తుల భవనం కూలటం పై సమగ్ర విచారణ జరిపిం చాలని, మృతుల కుటుం బాలకు కుటుంబానికి కోటి రూపాయలు, ఇంటి కో ఉద్యోగం ఇవ్వాలని, 1/70 ఏరియాలో చట్టానికి విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన గ్రామపంచాయతీ ఈ ఓ ని తక్షణమే సస్పెండ్ చేయాలని, బిల్డింగ్ యజమాని పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం భద్రాచలం పట్టణంలో బహుళ అంతస్తుల భవనం కూలిన ప్రదేశాన్ని పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత అధికారులు బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. బాధిత కుటుంబా లు రెండు రోజులుగా రోధిస్తున్న ప్రభుత్వం గానీ, అధికారులు గానీ కనీసం వారితో మాట్లాడి ధైర్యం చెప్పే పరిస్థితి లేదని అన్నారు. భద్రాచలం పట్టణంలో ఇంత పెద్ద సంఘటన జరిగిన ఉమ్మడి జిల్లాలోని మంత్రులు ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. తక్షణమే ఈ సంఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కుటుం బంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ యజమా నికి నిధులు ఎక్కడినుండి వస్తున్నాయో విచారణ జరిపించాలని, ఆధ్యాత్మికత పేరుతో తాను ఎక్కడనుండి నిధులు తీసుకొచ్చాడో తేల్చాలని, బహుళ అంతస్తుల నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడంలో రాజకీయ ఒత్తిళ్లు కూడా ఒక కారణ మని, ఈ బిల్డింగ్ నిర్మాణం విషయంలో ఎవరెవరి ప్రమేయం ఉందో పూర్తి విచారణ చేసి బట్టబయలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి,పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, ఏ రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## కెఓసి మేనేజర్ బదిలీ

**ఇల్లందు, మార్చి 27, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా కోయిగూడ ఓ పెన్ కాస్ట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సౌరబ్ సుమన్ పీకే ఓసి మణుగూరు ఏరియాకు గురువారం యాజమాన్యం బదిలీ చేశారు. అర్జీ 3 ఏరియాలోని అర్జీ ఓసి 1లో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న పేరాల శ్రీనివాసరావును కోయగూడెం ఓసి మేనేజర్ గా బదిలీ చేశారు.

## కేటీపీస్ 6 వ దశ నిర్మాణ కార్మికులకు న్యాయం చెయ్యాలి

- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు



**పాల్వంచ, మార్చి 27,ప్రజా జ్యోతి :** పాల్వంచ కేటీపీస్ 6 వ దశ నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురవారం పట్టణంనలోని అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతం లో 6 వ దశ నిర్మాణం లో కీలక పాత్ర పోశిషించిన కార్మికులకు నిర్మాణం అనంతరం ఉద్యోగ అవకాశం కల్పిస్తామని, లిఖితపూర్వకంగా హామీ ఇచ్చిన జెన్కో యాజమాన్యం మాట తప్పిందని గత ప్రభుత్వం కూడ ఈ కార్మికులకు న్యాయం చేస్తామని మాటలు చెప్పిందే తప్ప వీరికి ఎటువంటి న్యాయం చెయ్యలేదని అన్నారు. నిర్మాణం లో ఎటువంటి సంబంధం లేని వారికీ ఆర్డిజన్ పోస్టు ఇచ్చారు కానీ, నిర్మాణం లో ప్రాణాలకు తెగించి కష్టబడ్డ వారికీ మాత్రం న్యాయం జరగలేదన్నారు. ఇన్ని సంవత్సరాల నుండి 6 వ దశ కార్మికులు వారి ఉద్యోగాల కోసం పోరాటం చేస్తున్న ఈ ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం బాధాకరం అని అన్నారు. ఇప్పడి కైనా తక్షణమే ప్రభుత్వం & జెన్కో యాజమాన్యం కార్మికులతో చర్చలు జరిపి వారికీ న్యాయం చెయ్యాలి అని కోరారు. లేని యడల ఈ కార్మికులు చేసే పోరాటానికి బీజేపీ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, ఎస్టీ మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్, 6 వ దశ నిర్మాణ కార్మిక సంఘ నాయకులు వాంకుడోత్ హాథిరామ్, బి మురళి , రెహమాన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉండేటి ప్రసాద్ దశదిన కర్మకు హాజరైన జిల్లా నాయకులు కోరం



**టేకులపల్లి, మార్చి 27,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని సులానగర్ పంచాయతీకి చెందిన మాజీ వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ దశ దిన కర్మకు జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఉమా హాజరై చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడుని ప్రార్ధిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, భద్రు,శివ, బండ్ల రజినీ – శ్రీనివాస్, ఊళ్ళోజి ఉదయ్, జి.శ్రీను, సర్దార్, బానోత్ రవి, రెడ్యానాయక్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, ప్రసాద్, గురవయ్య, సునీల్,వీరస్వామి, సక్రు, బాలకృష్ణ, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి గ్రామ శివారులో వ్యక్తి మృతి



**టేకులపల్లి, మార్చి 27,ప్రజాజ్యోతి:** బొమ్మనపల్లి గ్రామ సమీపాన కారుకొండ క్రాస్ రోడ్డు లో ఉన్న జామయిల్ యార్డు వద్ద గురువారం సాయంత్రం వత్సవాయి మండలం ఖమ్మంపాడు గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం ఏపి రాష్ట్రం వత్సవాయి మండలం, ఖమ్మంపాడు గ్రామానికి చెందిన బండి రామకృష్ణ (50) అనే వ్యక్తి టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామ పంచాయితీ పరిధి కారుకొండ క్రాస్ రోడ్ వద్ద జామయిల్ యార్డు వద్దకి గురువారం మధ్యాహ్నం వచ్చిన రామకృష్ణ కాసేపు పడుకొని ఒక్కసారిగా నాకు ఊపిరి ఆడట్లేదాని అంటూ కూర్చొని మళ్ళీ పడిపోయాడు. అంబులెన్సులో వచ్చిన వైద్య సిబ్బంది పల్స్ చూసి చనిపోయాడని తెలిపారు.మృతుడి వద్ద బట్టలు, టాబ్లెట్స్, సెల్ ఫోన్ సహాయంతో అడ్రస్ గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. బాడీని కొత్తగూడెం మార్చురికి తరలించినట్లు వారు తెలిపారు.

# భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోట దేవదానం





**భద్రాచలం,మార్చి 27, ప్రజాజ్యోతి :** భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్య క్షుడిగా కోట దేవదానం గెలుపొందారు. గురువారం జరిగిన బార్ అసోసియే షన్ ఎన్నికల్లో 7 ఓట్ల మెజార్టీతో టి చైతన్య పై విజయం సాధించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ప్యానెల్ మెంబర్లు వైస్ ప్రెసిడెంట్ గా సున్నం రమేష్, జాయింట్ సెక్రెటరీ గా పూసాల శ్రీనివాస చారి , కోశాధికారిగా పేరాల నాగరాజు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా బండి రాం ప్రసాద్, లైబ్రరీ గా చందా హనుమంతరావు, లేడి రెప్రెజెంటేటివ్ గా పులుసు తరుణి విజయం సాధించారు. మొత్తం 95 ఓట్లు పోలవుగా కోట దేవదానం కు 51 ఓట్లు, టి చైతన్య కు 44 ఓట్లు పడ్డాయి. బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన న్యాయవాదులును భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు , సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది, ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి తిరుణాల మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**అన్నపురెడ్డిపల్లి, మార్చ్ 27, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారు కొన్ని దశాబ్దాలుగా కొలిచిన భక్తుల కోరికలు తీరుస్తూ , ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా తిరుణాల మహోత్సవాలు ఆలయ అభివృద్ధి వ్యయ ప్రధాత, ధర్మకర్త హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుటకు ఏర్పాటు చేస్తున్నారు. శ్రీ శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ళ మహోత్సవ ఆహ్వానం పత్రికను ఆవిష్కరించిన అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, గ్రామ పెద్దలు వనమా గాంధీ, పానుగంటి రాఘవులు, గౌళ్ళ రేణుక , చల్ల రమేష్, ఇనపనూరి రాంబాబు , భీముడు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామంలో వైద్య శిబిరం



**టేకులపల్లి, మార్చి27, ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం గిరిజన గుత్తి కోయ గుంపు నాగారపు జోగు గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స చేసి మందులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడనమ్మకాలు మీద ఆధారపడకుండా ఏమాత్రం అనారోగ్య సమస్యలు ఎదురైతే ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించి వ్యాధికి సంబంధించిన చికిత్సను తీసుకోవాలని వారు అన్నారు. మలేరియా, క్షయ వ్యాధిపై మహిళల్లో రక్తహీనత లోపం వల్ల వచ్చే అనర్థాలపై పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఇల్లు ఇల్లు తిరిగి పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ పోరండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్లు దన్సరి రాంబాబు, రమేష్ బాబు, ఆశా కార్యకర్త సుగుణ పాల్గొన్నారు.

# ప్రమాదంపై తగిన విచారణ జరిపించాలి

- బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి
- ఒక్కొక్క కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా





**భద్రాచలం టౌన్, మార్చి 27, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలో బుధవారం అంతస్తుల భవనం కూలి పోయి అత్యంత విషాధకర సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టమని, జరిగిన ప్రమాదంపై ప్రభుత్వం తగిన విచారణ జరిపించి కారకులపై తగిన చర్యలు తీసుకుని, ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా అన్నారు. భద్రాచలం పట్టణంలోని బోనాలవారి వీధిలో నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్తుల భవనం కుప్పకూలిన ప్రదేశాన్ని గురువారం సిపిఐ ప్రతినిధి బృంధం పరిశీలించింది. అనంతరం బాధిత కుటుంబాల వారిని పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ఇంత పెద్ద భవనం నిర్మాణమవుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటం సరైంది కాదన్నారు. నిర్మాణానికి అనుమతి ఇచ్చింది ఎవరని, నాణ్యతా ప్రమాణాలు పాటించారా లేదా అని చూసింది ఎవరో అన్నారు. నిర్మాణానికి సంబంధించి అధికారులు నోటీసులు అందించినప్పటికీ సదరు నిర్మాణ దారుడు లెక్కచేయకుండా పనులు చేసుకుంటూ పోయాడనే వార్తలు వస్తున్నాయని, జరిగిన సంఘటన పై ప్రభుత్వ సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శిధిలాల క్రింద నిలిగిపోయి మృతి చెందిన కార్మిక కుటుంబాలకు రూ.50 లక్షల నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇవ్వడమే కాకుండా భవన నిర్మాణదారుని నుండి కూడా పరిహారం ఇప్పించాలని చెప్పారు. కేసులు పెట్టి ఊరుకుంటే సరిపోదని, కుటుంబాలకు న్యాయం జరిగే వరకు వారి తరుపు సిపిఐ పోరాడుతుందన్నారు. అనంతరం సంఘటనా స్థలంలో ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ పాషా మాట్లాడారు. బాధిత కుటుంబాలను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని, ఇంత పెద్ద ప్రమాదానికి కారుకులైన వారిపై చట్ట పరమైన చర్యలుతీసుకుని మృతి చెంది కార్మిక కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి రవి కుమార్, కంచర్ల జమలయ్య భూక్య శ్రీను ఎస్వీఎస్ నాయుడు మా రెడ్డి శివాజీ ఏపూరి వెంకటేశ్వరరావు, కంభం మెట్టు శ్రీనివాస్, రామారావు శోభన్, సాయిరాం, సాయి శివ, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన బాధిత కుటుంబలకు తగిన పరిష్కారం చేయాలి

- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి
- బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు



**భద్రాచలం టౌన్, మార్చి 27(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలో నిర్మాణంలో కుప్ప కూలిన బహుళ అంతస్తుల భవన ప్రాంతాన్ని భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామ కృష్ణ గురువారం సంఘటన ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన భాదిత కుటుంబాలను ప్రభుత్వాన్ని రకాలుగా ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి కుటుంబానికి 50 లక్షల పరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణానికి మధ్యలో అధికారులు ఆపివేయమని నోటీసులు ఇచ్చిన అడ్డదారిలో భవన నిర్మాణం చేపట్టిన శ్రీపతి శ్రీనివాస్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు, నోటీసులు ఇచ్చినప్పటికీ అధికార పార్టీ మంత్రుల అనుచరుల అండదండలతో యదేచ్ఛగా భవన నిర్మాణం సాగిస్తున్నారని,బుధవారం జరిగిన ఈ ప్రమాదానికి కారణం ఎవరు బాధ్యత వహించాలని అన్నారు.. అనుమతులు మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా అనుమతులు రద్దు చేసిన పనులు నిలిపివేయడంలో అధికార యంత్రాంగం కూడా విఫలమైందని ఆరోపించారు.. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, సరైన నష్టపరిహారం అందించే వరకు బాధితుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు అయినాల రామకృష్ణ, గుంజా ఏడుకొండలు, కాసిపోయిన మోహన్ రావు, ఇమంది నాగేశ్వరరావు, నాగరాజు, తాండ్ర ప్రసాద్,డానియల్ ప్రదీప్, గోసుల శ్రీనివాసరావు, బద్ది బాబి, కీసర యువరాజు, తూతిక ప్రకాష్ ,మహిళా నాయకులు పూజల లక్ష్మి, స్రవంతి, ప్రియాంక తదితరులు ఉన్నారు.

# అత్యద్భుతంగా రచించారు

- ప్రభాకరాచార్యులు ఈ ప్రాంత వాసి కావడం మనందరికీ గర్వకారణం
- సద్గురుసాయి యొక్క దివ్య తత్వాన్ని ఆవిష్కరించారు.. పంబి హరిబాబు శ్రీ షిర్డీసాయి సేవాసమితి అధ్యక్షులు
- శ్రీసాయిబాబా మందిరంలో సాయినాథుని కవితమొగ్గలు ఆవిష్కరించిన పంబి హరిబాబు

**అశ్వారావుపేట, మార్చి 27, ప్రజాజ్యోతి:** సమర్థ సద్గురువు శ్రీ షిర్డీసాయినాథుని కీర్తిస్తూ ప్రభాకరాచార్యులు సాయినాధుని శతాదిక కవిత మొగ్గలు అని అద్భుతమైన అక్షర సుమాలతో బాబా జీవితాన్ని ఆవిష్కరించారని అటు వంటి రచయిత, కవి మన ప్రాంత వాసి కావడం మనందరికీ ఎంతో గర్వ కారణం అని శ్రీ షిర్డీసాయి సేవాసమితి అధ్యక్షులు పంబి హరిబాబు అన్నారు. గురువారం ప్రముఖ రచయిత, కవి సిద్ధాంతపు ప్రభాకారాచార్యులు సమర్థ సద్గురు సాయి బాబా పై రచించిన సాయినాధుని శతాధిక మొగ్గలు అనే పుస్త కాన్ని జంగారెడ్డి గూడెం రోడ్డులోని శ్రీ జ్ఞాన సాయిబాబా మందిరంలో కమిటీ సభ్యులతో కలిసి సేవా సమితి అధ్యక్షులు పంబి హరిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా జీవితాన్ని పదాల రూపం లో ప్రభాకరాచార్యులు ఆవిష్కరించారని ,ఈ పుస్తకం చదివితే సాయిచరిత్ర మొత్తం తెలిసేలా, అందరికీ అర్థమయ్యేలా రాశారన్నారు. సాయి భక్తులు ఈ పుస్తకాన్ని చదివి బాబా లీలలను మనసారా తలుచుకోవాలన్నారు. రచయిత ప్రభాకరాచార్యులు మాట్లాడుతూ సకల దేవతలు ఒకే రూపమని ప్రతి మనిషిలో దైవాన్ని చూడాలని చెప్పిన సమర్థ సద్గురువు సాయినాధుడు అన్నారు. పరబ్రహ్మ తత్వ రూపమైన సాయినాధుని గురించి ప్రతి ఒక్కరికి తెలియాలన్న తలంపుతో ఈ సాయినాధుని శతాధిక మొగ్గలు అనే పుస్తకాన్ని రచించానన్నారు. అనంతరం అర్చక స్వాముల ఆశీర్వచనములతో రచయిత ప్రభాకరాచార్యులను శ్రీ షిర్డీసాయి సేవాసమితి సభ్యులు శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ముళ్ళ సూరిబాబు, విమలా శ్రీదేవి లక్కిరెడ్డి కృష్ణా రెడ్డి, తిరుమల శెట్టి అప్పారావు స్వప్న, నాగబాబు నాయుడు, జ్యోతి, గౌరీ, పలువురు సాయి భక్తులు పాల్గొన్నారు.



# భద్రాచలం ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు విడుదల

- **ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం**

**భద్రాచలం ,మార్చి 27,(ప్రజాజ్యోతి ) :** తెలంగాణ ప్రభుత్వం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రత్యేక అభివృద్ధి నిధి కింద భూసేకరణ పరిహారం, పునరావాస కాలనీల అభివృద్ధి మరియు ఇతర అనుబంధ పనుల కోసం రూ. 34,45.87,000 లక్షలు (రూ. 34 కోట్ల 45 లక్షల 87 వేల రూపాయలు ) మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబర్ 93నువిడుదల చేసింది. ఈ మేరకు ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జారీ చేసిన జీవో ఆర్టీ నెంబర్ 246 (తేది: 30.08.2024)లో భద్రాచలం ఆలయ అభివృద్ధికి మొత్తం రూ. 6020.00 లక్షలు మంజూరు చేయగా, తాజాగా మొదటి విడతగా ఈ నిధులను విడుదల చేశారు.రెవెన్యూ (ఎండోమెంట్స్ ) శాఖ చేసిన అభ్యర్థన మేరకు, భూమి కోల్పోయిన వారికి పరిహారం చెల్లించడం, పర్యాటక మరి యు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల కోసం ఈ నిధు లను



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు విడుదల చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఈ పరిహారం చెల్లింపులు జరుగుతాయి.ఈ నిధులు "ప్రత్యేక అభివృద్ధి నిధి – సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు" పథకం కింద కేటాయించబడ్డాయి.

### ముఖ్యమంత్రిని కలిసిన ప్రజాప్రతినిధులు :

ఇట్టి కార్యక్రమములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో గృహ నిర్మాణ శాఖ , రెవెన్యూ శాఖ మరియు సమాచార & ప్రజా సంబంధాల శాఖ మంత్రి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, కోరం కనకయ్య, ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు కావడం పట్ల జిల్లా ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేసారు .ఈ నిధుల విడుదల భద్రాచలం దేవస్థానం పరిసరాల అభివృద్ధికి, భూమి కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తూ,సిఎం రేవంత్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజన మ్యూజియం పర్యాటకులకు కనువిందు కలిగేలా ముస్తాబు





- **ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం,మార్చి 27(ప్రజాజ్యోతి ):** ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు సంబంధించిన గిరిజన మ్యూజియం పర్యాటకులకు కనువిందు కలిగేలా ముస్తాబు చేయటం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం సాయంత్రం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సందర్శించి మ్యూజియంలో రూపుదిద్దుకున్న పెయింటింగ్ చిత్రాలను, కళాఖండాలను, వెదురుతో తయారుచేసిన వివిధ కళారూపాలను, బాక్స్ క్రికెట్ గ్రౌండ్, గిరిజన వంటకాలకు తయారుచేస్తున్న స్టాల్స్ ను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమినాడు ప్రారంభించడానికి సన్నాహాలు చేసినందున మ్యూజియంలోపల అన్ని పెయింటింగ్ చిత్రాలు, గిరిజన తెగలకు సంబంధించిన దేవతామూర్తులను ప్రతిష్టించడం జరిగిందని అలాగే ఒకటి రెండు పెయింటింగ్ చిత్రాలు తప్ప అన్ని పనులు పూర్తి అయిపోయినాయి అని, ఈ ఆదివారం లోపల మిగిలిన పనులు కూడా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేస్తామని అన్నారు. గోరు బంజారా సాంప్రదాయానికి సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు ఏమైనా ఉంటే వెంటనే వేయించాలని, పనులన్నీ పూర్తి కాగానే మ్యూజియం చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశాలను సదరం చేయించాలని, చిన్నారుల కొరకు ఏర్పాటుచేసిన బోటింగ్ చెరువులో అందమైన పూల మొక్కలు మరియు చిన్న చిన్న చేపల పెయింటింగ్ చిత్రాలు వేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎమ్ఓ రమణయ్య, ఎస్ ఓ భాస్కర్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏపీఓ పవర్ వేణు, డి ఈ హరీష్, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి

- **సహాయక చర్యలు ముమ్మరం చేయాలి**
- **నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**
- **బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు**
- **ఆర్డీవో కి వినతి పత్రం అందించిన సిఐటియు బృందం**

**భద్రాచలం టౌన్, మార్చి 27, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణం లో బుధవారం జరిగిన భవన నిర్మాణం ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారాన్ని అందించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో నాయకత్వ బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించి అందుతున్న సహాయక చర్యలపై అధికారులతో మాట్లాడి, అనంతరం బాధిత ఉపేందర్, కామేశ్వరరావు కుటుంబాలను పరామర్శించి భవన నిర్మాణ కార్మికులతో కలిసి భద్రాచలం ఆర్డీవో దామోదరావుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కోటం రాజు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ముదం శ్రీను లు మాట్లాడుతూ సంఘటన జరిగి 24 గంటలు గడిచిన సహాయక చర్యలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆరోపించారు. నాసిరకంగా ఆరు అంతస్తులు నిర్మించి కార్మికుల చావుకు కారణమైన సంబంధిత శ్రీపతి పై హత్య కేసుని నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గడిచిన 24 గంటల నుండి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పెద్దల నుండి గాని అధికారుల నుండి గాని ఎటువంటి భరోసా లేకపోగా కనీసం బాధిత కుటుంబాలకు మంచినీళ్లు ఇచ్చిన నాథుడే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయానికి 100 మీటర్లు దూరంలో నాసిరకంగా ఆరు అంతస్తులు నిర్మిస్తుంటే చోద్యం చూసిన గ్రామపంచాయతీ కార్యదర్శి నీ వెంటనే విధుల నుండి తొలగించాలని కోరారు. కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే



సిఐటియు ఆధ్వర్యంలో అన్ని రంగాలను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి, నాయకులు వై వి రామారావు, పారిల్లి సంతోష్ కుమార్, సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సిఐటియు పట్టణ నాయకులు అప్పారి రాము, ఏ రత్నం, చాట్ల శ్రీనివాసరావు, భూపేందర్ తోపాటు బాధిత కుటుంబ సభ్యులు వీరస్వామి, రాంబాబు, రాము, బాధిత కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- అపరిశుభ్రత నీటితో తయారైన ఐస్ తోనే జ్యూస్ తయారీ?
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రెడీమేడ్ జ్యూస్ పాయింట్లు
- నాణ్యతా ప్రమాణాలు హుష్ కాకి
- కొరవడిన ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ..?






# పొంచి ఉన్న... చల్లని ప్రమాదం

**ఇల్లందు, మార్చి 26, ప్రజాజ్యోతి :** వేసవికాలం వచ్చిందంటే చాలు చల్లని జ్యూస్ పాయింట్ల వద్ద ప్రజలు బారులు తిరుతారు. భానుడి ప్రతాపం నుంచి ఉపశమనం పొందేందుకు చల్లగా ఉండే ఇష్టమైన జ్యూస్ ను తాగుతూ తాత్కాలికంగా సేద తిరుతుంటారు. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటూ ఫ్రూట్ జ్యూస్ తయారీని ఇష్టాను సారంగా చేస్తూ నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు. వేసవి వచ్చిందంటే చాలు పట్టణంతో పాటు గ్రామాల్లో జ్యూస్ పాయింట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తూ ప్రజల ఆరోగ్యాన్ని జ్యూస్ రూపంలో క్షినింపచేస్తూ ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారనేది వాస్తవం. సహజంగా లభించే పండ్ల పేర్లతో ప్రచారం చేస్తూ వారి ఫ్లేవర్లతో తయారయ్యే ఫ్రూట్ జ్యూస్ లను తయారుచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యవహారంపై "ప్రజాజ్యోతి" ప్రత్యేక కథనం...

ముందుగా ఫ్రూట్ జ్యూస్ లు చల్లగా ఉండేందుకు వినియోగించే ఐస్ అపరిశుభ్రత నీటితో తయారు చేస్తున్నారు. సాధారణంగా తాగునీటిని తాగే సమయంలో రూ.2 వెచ్చించి మనం మినరల్ వాటర్ నే తాగుతున్నాము. కానీ అపరిశుభ్రత నీటితో తయారైన ఐస్ ను ఉపయోగించి తయారుచేసిన జ్యూస్ ను తాగేస్తుండడంతో అనేక రోగాలు రావచ్చు. ఇక ఫ్రూట్ జ్యూస్ లు తియ్యగా, రుచిగా ఉండేందుకు వినియోగించే చాక్రీన్, ఎసెన్స్ వంటివి కాలం చెల్లినవి కావడం, నాణ్యత లేకపోవడం విశేషం. అంతేకాదు ఫ్రూట్ సలాడ్ పేరుతో విక్రయిస్తున్న జ్యూస్ లలో వినియోగించే పండ్లు కాలం చెల్లినవే. జ్యూస్ మరింత టేస్ట్ గా ఉండేందుకు ఫ్రూట్ జ్యూస్ లకు సంబంధించిన ఫ్లేవర్స్ రూపంలోని ప్రమాదకర రసాయనాలను వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల కొన్ని ప్రముఖ శీతల పానీయాల తయారీల్లోనూ నాణ్యతా




ప్రమాణాలను పాటించడం లేదనే విషయాన్ని ప్రచార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న మనం సహజంగా తయారు చేస్తున్నారనుకుంటున్న జ్యూస్ లు చల్లగా ప్రజల ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఇకపోతే ఈ తంతు మొత్తాన్ని అరికట్టాల్సిన సంబంధిత ఆహార భద్రతా అధికారులు వీటిపై కన్నేసిన పాపాన పోలేదనేది సత్యం. దీంతో ఫ్రూట్ జ్యూస్ తయారీల పేరుతో ప్రజల ప్రాణాలను హరించే విధంగా తయారిదారుల వ్యవహారం 3 జ్యూస్ లు... 6 ఫ్రూట్ సలాడ్ లుగా కొనసాగుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు. చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ళ వరకూ ఇష్టంగా తినే పుల్ల ఐస్ క్రీమ్ ల నుండి కప్పు ఐస్ క్రీమ్ ల తయారు సైతం అపరిశుభ్ర నీటితోనే తయారు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఐస్ క్రీమ్ ల తయారీలో వినియోగించే రసాయనాలు, ఎసెన్స్, చాక్రిన్ వంటి పదార్థాలలో నాణ్యతను పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఐస్ క్రీమ్ తయారీ కేంద్రాల్లో వినియోగించే నీటిని, పదార్థాలను ఆహార భద్రత అధికారులు తనిఖీలు చేయడం లేదనేది తేటతెల్లమవుతుంది. ఇప్పటికైనా ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఐస్ క్రీమ్, ఫ్రూట్ జ్యూస్ తయారీ లపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది లేనిపక్షంలో ఇన్ ఫెక్షన్ తో ప్రజా ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఇంత జరుగుతున్నా కానీ సంభందిత ఫుడ్ సేఫ్టీ అధికారులు జ్యూస్ స్టాల్స్ తో పాటు ఇష్టను సారంగా నాణ్యత ప్రమాణాలు పాటించని రెస్టారెంట్ లపై తనిఖీలు చేయకపోవడం వెనుక మామూళ్లు అందుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తును వదిలి ప్రజల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించి ఇలా ప్రజలను రోగాల పాలు చేసే జ్యూస్ స్టాల్స్, రెస్టారెంట్ లపై తనిఖీలు నిర్వహించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.